# రాదే చెలీ!
# నమ్మరాదే చెలీ!

అరుగులు చాలా మంచివి. అంటే తలుపులు చెడ్డవనికాదు. పడుచుపిల్ల కొత్త చీర కట్టుకుని తలుపు దగ్గర నిలుచుంటే ఆ తలుపుకాస్త ఓర వాకిలిగా తీసివుంటే చూడ్డానికి ఎంతో బావుంటుంది.

తలుపవతల ఏముందో .... ఊహించుకుంటే బలే తమాషాగా ఉంటుంది. పిల్లడిని వొళ్లో వేసుకొని అరుగుమీద కూర్చుని పాలిస్తూ లోకాభిరామాయణం చెప్పుకునే తల్లిని చూడ్డం నాకెంతో ఇష్టం అన్నాడు మీరు

గుర్తుందా? అలాగే .... కిటికీలూ, కిటికీ తలుపులూ .... అవిమూసుకుం టాయి. తెరుచుకుంటాయి.

హృదయ కవాటాలు అంతేగా —

గోడలంటే నాకు గిట్టదు అన్నారు మీరు.

కోడలంటే అత్తకు గిట్టదు.

కోడలికి కొడుకు పుడితే బాగుంటుంది.

గోడలకి కిటికీలుండటం కాస్తలో కాస్త మెరుగే అనిపిస్తుంది. నాకు.

గోడలమధ్య చేసే పాపాలకి కిటికీలు ప్రాయశ్చిత్తం అంటారు మీరు. నాకు బోధపడలేదు.

చక్కని తోటకు చుట్టూ ముళ్ళ కంచె —

కాస్త సరదాగా నవ్వుతూ తుళ్ళుతూ వుండే పిల్లకు ఖడ్గమృగం లాటి మొగుడు.

పళ్ళచెట్టుకు ముళ్ళకంప - ప్రహారీగోడలకు గాజు పెంకులూ చూస్తోంటే యమచిరాగ్గా వుంటుంది.

కిటికీలకంటె ద్వారబంధాలు కాస్త మెరుగు.

బయటికి పోవచ్చు-లోపలికి రావచ్చు.

ఎవరెవరో ఎక్కడెక్కడ్నుంచో వస్తారు. పోతారు. తలుపులు వేసుంటే తప్ప సరుకూ, జప్పరా. నగలూ నట్రా. బట్టలుపెట్టె. నానా సామానూ బయటకు నడవవచ్చు. అలాగే ఐశ్వర్యం కీర్తీ ప్రతిష్టా లోపలికి రావచ్చు. లోపలున్నవి బయటకు పోవచ్చు।

యస్ - నో. ఆల్ రైట్।

కిటికీలు మంచివి. కిటికీలోంచి చూడొచ్చు: చూస్తూ ఆశలతో కాలం గడపవచ్చు।

గాలీ వెల్తూరూ వస్తుంది. ఇంట్లోంచి పూచిక పుల్ల బైటికిపోదు.

అరుగుమీద కూర్చుని వీధికేసి చూస్తూంటే (అందుకనే ఆడ వాళ్ళు గుమ్మాలదగ్గర నించుంటారు. గుమ్మాలదగ్గర ఆడవాళ్ళు నిల్చుంటే గుమ్మాలు అందంగా వుంటాయి.) అటూ ఇటూ నడిచే మనుష్యులు. సైకిళ్ళు. రిక్షాలు. కూరల వాళ్ళూ పళ్ళవాళ్ళు. బుట్టల వాళ్ళు. తట్టల వాళ్ళు. అంతా వండర్ ఫుల్‌గా వుంటుంది. మా నాన్న నన్ను గుమ్మం దగ్గర నిల్చుంటే వీపు చీరేస్తానన్నాడు ఎప్పుడు? పధ్నాలుగో ఏట.... పధ్నాలుగేళ్ళ ఆడపిల్ల గుమ్మందగ్గర నిల్చుంటే కవులూ కుర్రవాళ్లూ హర్షిస్తారేమోగాని తల్లిదండ్రులు హర్షించరు కదుంగదు దుఃఖిస్తారు. ఒకవేళ వీపు చీరేస్తానని బెదరించటం కూడా కద్దు! వీపు చీరడమంటే....ఊహిం చుకున్న మాత్రం చేత ఒళ్లు కంపరమెత్తి పోతోంది ఏమండీ.మీ నాన్న గారు పోనీ ఇంకెవరైనా పెద్దలు మీ వీపు ఎప్పుడన్నా చీరేశారా? క్షమిం చండి! ఒంట్లో బాగులేదు. ఇవాళేదో నోటికొచ్చినట్లు మాట్లాడు తున్నాను తీరా పెళ్ళయి ఇన్నేళ్ళయాక మీ చిన్నప్పటి ప్రవర్తన మీద ఇప్పుడు నాకు కోపం వస్తోంది. ఈ వయసులోనే నుండి మీరు అప్పటి చిన్న ఇస్కూలు కుర్రవాడి రూపంలో వుంటే చెవులు మెలిపెట్టేద్దును. వీపుమీద గుద్దులు గుద్దుదును. బుగ్గలు గిల్లేసి మీచేత గోడకుర్చీ వేయించే దాన్ని ఎందుకని? ఎందుకని అడగరేం? మీరు చిన్నప్పుడు ఇంట్లోంచి డబ్బులెత్తుకుపోయేవారట. పెట్లోంచి నోట్లు కాజేసే వారట మా నాన్న రిస్టువాచీ మీరే కాజేసార్ట....చిన్నప్పుడు దొంగ ఇప్పుడు పెద్దమనిషి అయినా మిమ్మల్ని ఎలా శిక్షించడం అప్పుడు జేబిలో డబ్బు? పెట్లో నోట్లు, రిస్టు వాచీలు కాజేసి తరవాత ఆడపిల్లల హృదయాల జోలికి

మటుకు వెళ్ళరనీ. వెళ్ళలేదనీ రుజువేమిటి? అసలు మీ మగవాళ్ళను నమ్మే పనిలేదు.

శ్రీరామచంద్రుడొక్కడూ లేడు.

ఈవాళ ఇదేమిటిలావస్తున్నాయి ఆలోచన్లు? చెవుల్లో? హోరు సముద్రపొద్దున నించున్నట్లుంది.

ఒడ్డున నించున్న దాన్ని చిన్నదాన్ని సముద్రం లోకి తోశారు పెద్దవాళ్ళు.

ఈదుతున్నాను సంసారం - మిహిర్ సేను అనే లాయరు కుర్రాడు సముద్రాల్ని యీదేట్ట! ఏమాశ్చెర్యం? మేస్తరీ గిరీ చేసి. ఇద్దరు ముగ్గురు ఆడపిల్లలకు పెళ్ళిళ్ళుచేసి. పిల్లలకు చదువులు చెప్పించి - ఏ ఎండకా గొడుగు పట్టి రోగాలకు డాక్టర్ల చుట్టూ తిరిగి బ్రతికి బట్ట కట్టి గుది బండ సంసారాన్ని ఓ ఒడ్డుకు చేర్చిన సంసారికి ఏ బిరుదులూ యివ్వరే? కాలవలు ఈది గోడలు దూకడం గొప్ప పనులయితే సంసారాల్ని ఈద డం గొప్పకాదూ? బ్రతకటం గొప్పకాదు. ఎన్ని సర్కసు ఫీట్లు చేయ కుండా జీవితం వెళ్తుందీ? కాదు - కాదు, జీవించటం గొప్పకాదు. సర్కసు ఫీట్లు చేయడమే గొప్ప .... నా మనసేమిటి? చాకులా యింత పదునుగా వుందీ? మాటలేవిటి — ఇలా బాతుల్లా దూసుకు వస్తున్నాయి. గాలీ వెల్తురూ చొరని చీకటి కొట్లో బంధించిన ఆడదాని మనసులోని ఊహల్లా.... పరిగెట్టుకు ఒకటి వెంటొకటి రవిలు పెట్టిల్లా త్రోసుకు వస్తున్నాయేం?

ఎవరుచెప్మా నా ముందు నిల్చుంది?

శ్రీవారు మీరే....మీరే....మీరా?

వైదుయు కంలేట్?

నాకు టెంపరేచర్ ఎక్కువగా వుంది. జ్వరం తీవ్రంగా ఉన్నట్లుంది.

జ్వరతీవ్రతవల్ల ఏం మాట్లాడ కూడదో నాకు తెలియడం లేదు. పుచ్చుగున్నాను. పుచ్చుగున్నాను. మీరు తెచ్చిన మందు. కథలురాసే డాక్టరు గారి దగ్గరనుంచి మీరు తెచ్చిన మందు — అలిమార్లో పుస్తకాల వెనుక నా కోసం తెచ్చి దాచిన సీసాలోని మందు ముక్కు మూసుకుని కళ్ళు తెరచి గటాగటా త్రాగేశాను.

అంత మంచి మందిచ్చిన కథల డాక్టరుగారికి వెరీ మెనీ థాంక్స్ గాలిలో తేలిపోతున్నట్లుగా ఉంది మనసున మల్లెల మాల లూగెనే ...

ఏవిటీ? ఏవిటా చిందులు? ఏమా చిరాకు —

అది నా మందు కాదా? నా కోసం మీరసలు మందు పట్టా లేదా? తెచ్చారునాన్నగారు గూట్లో పుస్తకాల వెనక పెద్ద సీసాడు మందు తెచ్చారు అన్నాడు రాముగాడు. ఆ వెధవే నండీ మంచి నీళ్ళ గ్లాసుతో గ్లాసుడు మందు త్రాగమ్మా జ్వరం పోతుంది అని తెచ్చి ఇచ్చాడు. మరి ఇంతకీ — ఈ సీసా యిది నా కోసం తెచ్చిన మందుకాదా? లాపుపాటి పుస్తకాల వెనక దీన్ని ఎవరు పెట్టారు చెప్మా?